


డబులిస్తేనే ఉత్సవాలు

దశాబ్ది ఉత్సవాలకు నిధులు కేటాయించాలని, లేదంటే వేడుకలకు దూరంగా ఉంటామని పలువురు సర్పంచులు తేల్చి చెప్పారు. 8లో▸



చినుకు పడినా చీకటే

గాలి వీచినా.. చినుకు పడినా విద్యుత్ సరఫ రాకు అంతరాయం కలుగుతోంది. దీంతో రాత్రి వేళ అంధకారం రాజ్యమేలుతోంది. 8లో▸



దశాబ్దం గడిచినా దశ మారలే!

వసతి గృహ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి దశాబ్ద కాలం గడిచినా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. 9లో▸

న్యూస్‌రీల్

ధాన్యం తడవనీయొద్దు



సాల్వీడులో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఎం రామ్మూర్తి

కుల్కచర్ల: అకాల వర్షాల నేపథ్యంలో కొను గోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలపై జాగ్రత్త వహించాలని సెర్ప్ డీపీఎం రామ్మూర్తి సూచిం చారు. బుధవారం సాల్వీడులోని సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ధాన్యం తడిచే అవకాశం ఉన్నందున అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం నిల్వలు ఎక్కువగా లేకుండా చూసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సిబ్బంది గణేశ్ తదితరులు ఉన్నారు.

అర్చకుల గౌరవ వేతనం పెంపుపై డీడీఎన్‌ఎస్ హర్షం



హర్షం వ్యక్తం చేస్తున్న దౌల్తాబాద్ వాసుదేవశర్మ తదితరులు

కొడంగల్ రూరల్: ధూపదీప నైవేద్య అర్చకు ల(డీడీఎన్‌ఎస్)కు వేతనాలు పెంచుతూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేసిన ప్రకట నపై అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌల్తాబాద్ వాసుదేవశర్మ ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. అర్చకుల జీవన స్థితిగతులను వివరించడంతో పాటు గౌరవ వేతనాన్ని రూ.22,500 చేయాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈనేపథ్యంలో రూ.10 వేలకు పెంచుతూ సీఎం ప్రకటించడం పై హర్షం వ్యక్తంచేశారు. డీడీఎన్‌ఎస్ అర్చకులు ఐక్యంగా సాగుతూ రాబోయే రోజుల్లో రూ.22,500 వేతనం పొందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జిల్లా, రాష్ట్ర కార్యవర్గం కృ తనిశ్చయంతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. పెంచిన వేతనాలపై ప్రభుత్వం, సీఎం కేసీఆర్, ఇందుకు కృషి చేసిన రమ ణాచారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని పురస్కరించుకుని ధూపదీప నైవేద్య అర్చకులు రాష్ట్రంలోని దేవాలయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గోత్ర నామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిం చాలని సూచించారు. కార్యక్రమంలో డీడీఎన్ ఎస్ జిల్లా అధ్యక్షుడు లోకూర్తి జయతీర్థాచారి, సభ్యులు కిట్టుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఒకే పాఠశాల నుంచి 66 మందికి గురుకుల సీట్లు

ధారూరు: మండల కేంద్రంలోని శ్రీవిద్యా భారతి విద్యామందిర్‌కు చెందిన 84 మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష రాయగా వీరిలో 66 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు గురుకులాల్లో ఆరో తరగతి అడ్మిషన్లు పొందుతారు. ఒక పాఠశాల నుంచి ఒకేసారి 66 మంది ఉత్తమ ప్రతిభ కనబర్చి, సీట్లు సాధించడం రాష్ట్ర చరి త్రలోనే తొలిసారి అని ప్రధానాచారి యాదయ్య తెలిపారు. ఇందులో అధ్యాపకుల ప్రాత ఎనలేనిదని పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



అద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కొడంగల్: మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి బుధవారం పరి శీలించారు. స్థానికులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకు న్నారు. వీటి పరిష్కారానికి తనవంతు సహ కారం అందిస్తానని తెలిపారు. కుమ్మరివాడకు వెళ్లి స్థానికులతో మాట్లాడారు. కులవృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుం దని చెప్పారు. నాయీబ్రాహ్మణులతో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మున్సిపల్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనం తరం మండల పరిధిలోని సంగాయిపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌రావ్ యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మిఠాయి రాజు, రమేష్‌బాబు, దత్తురెడ్డి, నవాజొద్దీన్ పాల్గొన్నారు.

ప్రత్యేకత చాటేలా..

- రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు
- అన్ని శాఖల సమన్వయం, అన్నివర్గాల భాగస్వామ్యమే లక్ష్యం
- అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించేలా దశాబ్ది సంబరాలు
- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సి.నారాయణరెడ్డి



అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్/ వికారాబాద్ అర్బన్/తాండూరు: రాష్ట్ర అవతరణను పురస్కరించుకుని నిర్వహించ నున్న దశాబ్ది ఉత్సవాలకు సంబంధించిన ఏర్పా ట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా జూన్ 2నుంచి 22 వరకు ఘనంగా కార్యక్ర మాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొమ్మిదేళ్ల పాలనలో నిర్వహించిన కార్యక్రమాలు, సంక్షేమం, అభివృద్ధిని వివరించాలని సూచించింది. ఈమేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించారు. శుక్రవారం పతాక వందనంతో ప్రారంభమయ్యే దశాబ్ది సంబ రాలు 22న అమరవీరుల సంస్మరణ సభలతో ముగుస్తాయి. ఆయా శాఖల ద్వారా గడిచిన తొమ్మి దేళ్లలో సాధించిన ప్రగతి, సంక్షేమాన్ని గణాం కాలతో ప్రజలకు తెలియజేయనున్నారు.

ప్రచారానికే ప్రాధాన్యం

అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రజా ప్రతినిధులు సమన్వ యంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేసి, ప్రభుత్వం దగ్గర మార్కులు కొట్టేయాలనే కృతని శ్చయంతో అధికారులు పని చేస్తున్నారు. ఇందు కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పలు కార్య క్రమాలు రూపొందించారు. ఇందులో అన్నివర్గాల వారిని భాగస్వాములను చేయనున్నారు. అభివృద్ధి పనుల వివరాలతో కూడిన ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసేందుకు రెడీ అయ్యారు.

రూ.3 కోట్ల నిధులు

వేడుకల నిర్వహణం కోసం ప్రభుత్వం నుంచి ప్రతీ జిల్లాకు రూ.3 కోట్ల నుంచి రూ.4కోట్లు మంజూర య్యాయి. ఇందులో భాగంగా మన జిల్లాకు రూ.3 కోట్లు వచ్చాయి. ఈ నిధులను సద్వినియోగం చేస్తూ.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సంబరాలను సక్సెస్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

ముఖ్యఅతిథిగా వినోద్‌కుమార్

రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సి.నారాయ ణరెడ్డి ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఎస్పీ కోటిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ రాహుల్‌శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణఅమిత్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. 2న ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లో ప్రారంభమయ్యే సంబరాలకు రాష్ట్ర ప్రణాళిక సం ఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. తొలిరోజు అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో పతాక ఆవిష్కరణ వేడుకలు నిర్వహించాలని, ప్రతీ ఉద్యోగి ఇందులో పాల్గొనాలని ఆదేశించారు. వేడుకల్లో ప్రధానంగా జూన్ 3న జిల్లాలోని 99 రైతు వేదికల వద్ద వెయ్యి మంది కర్షకులతో సంబరాల నిర్వహణ. ఎడ్ల బండ్ల ఊరేగింపు, సహపంక్తి భోజనాలు. జూన్ 4న సురక్ష దినోత్సవం, 5న విద్యుత్ విజయోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహిస్తారు.

ప్రాణం తీసిన ప్రహరీ నిర్మాణం

- ఇరు కుటుంబాల మధ్య తరచూ గొడవలు
- మూకుమ్మడి దాడిలో వ్యక్తి దుర్మరణం
- టేకులపల్లిలో ఘటన
- గ్రామాన్ని సందర్శించిన డీఎస్పీ



మృతుడు రాములు (ఫైల్)

మోమిన్‌పేట: ఇంటి ప్రహరీ నిర్మాణం విషయంలో జరిగిన గొడవ ఓ నిండు ప్రాణాన్ని బలితీసు కుంది. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం మోమిన్ పేటలో చోటు చేసుకుంది. ఇన్‌చార్జ్ సీఐ అయ్యప్ప తెలిపిన వివరాల ప్రకారం.. టేకుల పల్లికి చెందిన గొల్ల రాములు(50) తన స్థలం లో నూతన ఇంటిని నిర్మిస్తున్నాడు. ఈ విషయంలో వీరి ఇంటి పక్కనే ఉండే ఖాజా అలి యాస్ బాబాతో ఇరుకుటుంబాలకు తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇరువురి ఇళ్ల మధ్య ఇద్దరికి సంబంధించిన గజం స్థలం ఉం ది. వాస్తు ప్రకారం ఇటువైపు డోర్ ఏర్పాటు చేసుకోవాలని రాములు ప్రయత్నించగా బాబా కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. ఈ విషయమై రెండు నెలల క్రితం పంచాయితీ నిర్వహించగా.. గ్రామ పెద్దలు ఇద్దరికీ సర్ది చెప్పారు. వీరి సూచన మేరకు రాములు తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నాడు. ఇదిలా ఉండగా బుధవారం మధ్యాహ్నం ఇంటికి ప్రహరీ నిర్మించేందుకు రాములు ప్రయత్నిం చాడు. దీంతో బాబా, ఇతని భార్య రహీము న్నిసా బేగం, కుమారులు జలాల్, కైఫ్ రాములపై మూకుమ్మడి దాడి చేశారు. తీవ్ర గాయాలపాలైన బాధితుడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే చని పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి కుమారుడు మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ సత్యనారాయణ గ్రామానికి వెళ్లి వివరాలు ఆరా తీశారు. ఎస్ ఐలు విజయ్‌ప్రకాశ్, అరుణ్‌కుమార్ ఉన్నారు.



నిర్మాణంలో ఉన్న రాములు ఇల్లు, పక్కనే బాబా ఇల్లు

క్యూఆర్‌తో నకిలీకి చెక్

- విత్తన ప్యాకెట్లపై ప్రత్యేక కోడ్
- తప్పకుండా పాటించాలని ప్రభుత్వ ఆదేశం
- ప్రస్తుత సీజన్‌నుంచే అమలు

పరిగి: విత్తన ప్యాకెట్లపై విధిగా క్యూఆర్ కోడ్ ముద్రించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీడ్ కంపె నీలకు ఆదేశాలు జారీ చేశాయి. ఈ మేరకు మార్కెట్‌లో రైతులకు విక్రయించే పత్తి విత్తన ప్యాకెట్‌పై క్యూఆర్‌కోడ్ తప్పనిసరిగా ముద్రిం చాలని విత్తన కంపెనీలకు కేంద్రం సూచించింది. నియోజకవర్గంలోని పరిగి, దోమ, కుల్కచర్ల, చౌడా పూర్, పూడూరు మండలాల్లో సాగు చేసే పత్తి, మొక్కజొన్న విత్తనాలకు ప్రైవేటు కంపెనీలే దిక్కు. ఈ నేపథ్యంలో అమాయక రైతులకు నకిలీ, నాసి రకం సీడ్స్ కట్టబెట్టేందుకు కొంతమంది వ్యాపా రులు సిద్ధమయ్యారు. దీన్ని అరికట్టేందుకు క్యూఆర్ కోడ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించడం రైతులకు ఊరట కలిగించే అంశం.

1.78 లక్షల ఎకరాల్లో సాగు

పరిగి నియోజకవర్గంలో చాలా మంది వ్యవ సాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో 1.78 లక్షల ఎకరాల్లో రైతులు పంట సాగును వర్షాకాలం సీజన్‌లో సాగు చేస్తారు. ఇందులో ఎక్కువ శాతం పత్తి, మొక్కజ జొన్న వేస్తారు. సీజన్ ప్రారంభమవుతున్న క్రమం లో పలు రకాల కంపెనీలు తమ విత్తనాలను మార్కెట్‌లోకి విడుదల చేశాయి. ఇందులో ఏవి నకిలీవో..? ఏవి అసలువో తెలియని పరిస్థితి నెల కొంది. కంపెనీలు అమ్మే విత్తనాల్లోనే ఒక్కోసారి నాసిరకం వస్తున్నాయని, దీంతో ఆశించిన స్థాయిలో దిగుబడి రావడం లేదని రైతులు ఆవే దన వ్యక్తంచేస్తున్నారు. నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోయిన సందర్భంలో పలు కారణాలు చెప్పి పరిహారం ఇవ్వడం లేదు. నకిలీ విత్తనంతో పాటు నాసిరకం విత్తనాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం విత్తనాల ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్ తప్పని సరి చేసింది.

పూర్తి సమాచారం

కంపెనీలు విక్రయించే విత్తన ప్యాకెట్లపై విత్తనాల లాట్ సంఖ్య, ఎక్కడ పండించారు, వగడం రకం పేరు, ఎక్కడ శుద్ధి చేశారు, వాటి సాగు కాలపరి మితి, విత్తనాన్ని సర్టిఫైడ్ చేసిన సంస్థ పేరు, చిరునామా, జన్యు పరమైన వివరాలు క్యూఆర్ కోడ్‌లో ఉంటాయి. మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న, వరి విత్తనాల విక్రయం ఎక్కువగా ఉంటుంది. అయితే అసలు విత్తనాల కన్నా ముందే.. నకిలీ విత్తనాలు మార్కెట్‌లోకి వచ్చేశాయి. నకిలీ విత్తన సంచులపై లేబుల్ నంబర్, లాట్ నంబర్ విత్తనా లను పరీక్షించిన తేదీ, ప్యాకింగ్ తేదీ, వ్యాలిడిటీ, ఎమ్మార్పీ ఇవేవీ ఉండవు. కొన్ని కంపెనీలు బోగస్ లేబుల్ వేసి నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమస్యను అధిగమించేందుకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి చేసినట్లు తెలుస్తోంది. గతేడాది ప్రభుత్వ రంగ సంస్థలు విక్రయించే విత్తనాలపై క్యూఆర్ కోడ్‌లు ముద్రించగా, ఈ సీజన్ నుంచి ప్రైవేటు కంపెనీలు సైతం ప్యాకెట్లపై కోడ్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాయి. కొన్ని పేరు పొందిన కంపెనీలు మాత్రమే క్యూఆర్ కోడ్‌లు ముద్రించి విత్తనాలు విక్రయిస్తున్నా, కొన్ని కంపె నీలు కోడ్ లేకుండానే విక్రయిస్తున్నాయి.



విత్తన ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్‌తో లేబుల్

రసీదు తీసుకోవాలి

విత్తన ప్యాకెట్లపై కొన్ని కంపెనీలకు క్యూఆర్ కోడ్‌లు ఉన్నాయి. మరికొన్నింటికి లేవు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న విత్తనాల ప్యాకెట్లకు క్యూఆర్ కోడ్ ఉంటుంది. దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉండదు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత తప్పకుండా రసీదు తీసుకోవాలి.

– డీఎస్ లక్ష్మీకుమారి, ఏడీఏ పరిగి

గృహ నిర్మాణం బహు భారం

- పెరిగిన స్టీల్, సిమెంట్, ఇసుక, ఇటుక ధరలు
- రెండింతలైన దినసరి కూలి డబ్బులు
- ఆందోళనలో పేద, మధ్య తరగతి ప్రజలు



నిర్మాణంలో ఉన్న భవనం

కొడంగల్: ప్రస్తుత పరిస్థితుల్లో భవన నిర్మాణం భారంగా మారింది. దినసరి కూలీల వేతనాలు పెరిగాయి గతంతో పోలిస్తే రెండింతలయ్యాయి. స్థానికంగా కూలీలు దొరకడం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలే అడ్డాపై ఉంటు న్నారు. జిల్లాలో భవన నిర్మాణాలు యజ మానులకు గుదిబండగా మారింది. స్టీల్, సిమెం ట్, ఇసుక, ఇటుక ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. వాగులు వంకల నుంచి ఇసుకను తరలించకుండా గస్తీ పెంచారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక అధికారికంగా దొరుకు తున్నా ట్రాక్టర్లు, లారీల రవాణా చార్జీలు ఎక్కువగా ఉన్నాయి. డీజిల్ లీటర్ ధర రూ.100 ఉండడంతో లారీల యజమానులు కిరాయి ఎక్కు వగా చెబుతున్నారు. కొంతమంది సంపన్నులు అధిక మొత్తం చెల్లించి ఇసుక తెప్పించుకుంటు న్నారు. ప్రభుత్వం నుంచి ఒక పర్మిట్ తీసుకొని రెం డు లేదా మూడు లారీల చొప్పున విక్రయిస్తు న్నారు. ఇలా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతు న్నారు. ఈ విషయంలో పోలీసులు, మైనింగ్, రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని వినియో గదారులు కోరుతున్నారు. కొడంగల్‌లో అక్రమం గా ఇసుకను డంప్ చేసి వ్యాపారం చేస్తున్న వారిపై పోలీసులు నిఘా పెంచారు. ఫిల్టర్ ఇసుకను విక్ర యిస్తున్నారని ఇంటి యజమానులు ఆరోపి స్తున్నారు. ఫిల్టర్ ఇసుకను తెచ్చి అధిక ధరకు విక్ర యిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

పెరిగిన స్టీల్.. సిమెంట్

జీఎస్టీతో కలిపి ప్రస్తుత మార్కెట్‌లో బ్రాండెడ్ సిమెంట్ బస్తా ధర రూ.340 ఉంది. త్వరలో మరిం త పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతు న్నారు. 10 ఎంఎం స్టీల్ ధర క్వింటాల్‌కు రూ.6,420, 16ఎంఎం ధర క్వింటాల్‌కు రూ.6,300, 20ఎంఎం ధర రూ.6,300 ఉంది. గతంలో రూ.3,600 ఉన్న స్టీల్ ధర ప్రస్తుతం రెట్టిం పైంది. దీంతో కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టిన యజమానులు ఆందోళన చెందుతున్నారు. ఇలా పెరిగిన ధరల కారణంగా ఇంటి బడ్జెట్ లెక్కకు మిం చిపోతోందని యజమానులు ఆవేదన వ్యక్తంచేస్తు న్నారు. ప్రస్తుత నేపథ్యంలో చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, అసంఘటిత కార్మికులకు సొంతింటి కల అందని ద్రాక్షగానే మారింది. ఇంటి నిర్మాణానికి అధికంగా వాడే స్టీల్, సిమెంట్, కంకర, ఇసుక ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు.

ఖర్చు పెరిగింది



ఇళ్ల నిర్మాణానికి ఖర్చు పెరిగింది. ఇసుక, స్టీల్, కం కర, ఇటుక, సిమెంట్ ధరలు పెరిగాయి. గతం కంటే ధర రెట్టింపు అయిం ది. రోజు రోజుకూ ఇంటి నిర్మాణ వ్యయం పెరుగుతోంది. కూలీల వేతనాలు కూడా పెరగడం వల్ల సామాన్యులు ఇల్లు కట్టాలం టే గగనంగా మారింది.

– మురహరి, కొడంగల్

విద్య విలువలు నేర్పిస్తుంది



స్కూల్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న జేడీ లక్ష్మీనారాయణ

పరిగి: విద్య విలువలను నేర్పుతుందని సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. బుధ వారం పట్టణ కేంద్రంలో ఓ ప్రైవేటు స్కూల్ ప్రారం భోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే టి.రా మ్మోహన్‌రెడ్డితో కలసి స్కూల్‌ను ప్రారంభించారు. వ్యాపార ధోరణితో కాకుండా సేవా దృక్పథంతో స్కూల్‌ను నడిపించాలని సూచించారు.

‘అనువంశిక’ హామీ అభినందనీయం

సీఎం కేసీఆర్‌కు చిలుకూరు బాలాజీ అర్చకుడు రంగరాజన్ కృతజ్ఞతలు

మొయినాబాద్: అనువంశిక అర్చకుల సమ స్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇవ్వడం అభినందనీయమని ఆలయాల పరిరక్షణ ఉద్యమ కన్వీనర్, చిలు కూరు బాలాజీ దేవాలయం అర్చకుడు సీఎస్ రంగరాజన్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అనువం శిక అర్చకుల సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రన్నారు. విప్రహిత బ్రాహ్మణ భవన సము దాయ ప్రారంభోత్సవ సభలో తాను కూడా అనువంశిక అర్చక సర్వీస్ రూల్స్‌ను తక్షణమే అమలు చేయాలని చెప్పానన్నారు. వంశపారంపరాగత అర్చకుల పద్ధతులను, తెలంగాణలో ముతవల్లి అనే వ్యవస్థలను ప్రభుత్వం నిలిపివేస్తే సంప్రదాయ దేవాల యాలు, గ్రామీణ దేవాలయాలు మూతపడ తాయని 1996లో తన తండ్రి ఎంవీ సౌందర రాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు సానుకూలంగా స్పందించిన విష యాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అర్చకులు, ఆలయ ఉద్యో గులకు పే స్కేల్‌లను విజయవంతంగా అమలు చేస్తుందని రంగరాజన్ ప్రశంసించారు.

మహాగణపతి @ 61 అడుగులు

ఖైరతాబాద్: ఖైరతాబాద్ మహాగణపతి అంటేనే ప్రత్యేకతలకు నిలయం. గత ఏడాది 60 అడుగుల ఎత్తులో దర్శనమిచ్చిన మహాగణపతి ఈ సంవ త్సరం రికార్డు స్థాయిలో 61 అడుగులతో భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం నిర్వహించిన కర్రపూజా కార్య క్రమంలో తెలిపారు. ప్రతి యేటా ఖైరతాబాద్ మహాగణపతి తయారీ పనులకు మూడు నెలల ముందే నిర్జల ఏకాదశి రోజు కర్రపూజ నిర్వహించి పనులను ప్రారంభిస్తారు. అదే ఆనవాయితీగా బుధవారం సాయంత్రం ఖైరతాబాద్ మహాగణపతి సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కర్రపూ జతో విగ్రహ తయారీ పనులకు శ్రీకారం చుట్టారు.

- 69వ సంవత్సరం సందర్భంగా ఈసారి ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి సుదర్శన్‌కు అంకితమిస్తూ 61 అడుగుల మట్టి వినాయకుడిని తయారుచే యాలని నిర్ణయించినట్లు కన్వీనర్ సందీప్‌రాజ్ తెలిపారు. వారం రోజుల్లో మహాగణపతి నమూ నాను విడుదల చేస్తామన్నారు. ఈ సందర్భంగా తెలి పారు. గత ... సంవత్సరం శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్, ఆర్టిస్టు జోగారావు

ఈ ఏడాది మట్టి వినాయకుడే ఎత్తైనది

- ఖైరతాబాద్ విగ్రహ తయారీ పనులకు ... నకర్రపూజతో శ్రీకారం.
- వారం రోజుల్లో నమూనా విడుదల

... ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఖైరతాబాద్



ఖైరతాబాద్ మహా గణపతి కర్ర పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్

మహాగణపతి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. వినాయక ఉత్సవాలకు ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ విజయారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, భాగ్యనగర గణేష్ ఉత్సవ కమిటి కార్యదర్శి భగవంతరావు, ఉపాధ్యక్షుడు కరోడిమల్, లైబ్రరీ చైర్‌పర్సన్ ప్రసన్న, గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజింగ్ సెక్ర టరి సింగరి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నాటకాన్ని చూసేందుకు వెళ్లిన వృద్ధుడు మృతి

రైలు కిందపడి దుర్మరణం


హన్మంత్(ఫైల్)

షాద్‌నగర్‌రూరల్: గ్రామంలో ప్రదర్శిస్తున్న నాటకాన్ని చూసేందుకు వెళ్లిన వృద్ధుడు రైలు కింద పడి దుర్మరణం చెందాడు. ఈ ఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ గ్రామానికి చెందిన హన్మంతు(63)కు మతిస్థిమితం సరిగా లేదు. మంగళవారం రాత్రి గ్రామంలో నిర్వహించిన నాటికను చూసేందుకు వెళ్తున్నాని చెప్పాడు. ఉదయం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతుండగా గ్రామ శివారులోని రైల్వే పట్టాలపై విగతజీవిగా కన్పించాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

అనుమానాస్పదంగా కూలీ..


రోహిత్‌కుమార్ మృతదేహం

షాబాద్: అనుమానాస్పదంగా కూలీ మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన ప్రకారం.. షాబాద్‌కు చెందిన తొంట వెంకటయ్య దైవాలగూడకు వెళ్లే దారిలో ఓ ఫంక్షన్‌హాల్ నిర్మిస్తున్నాడు. నగరంలోని ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ షబ్బీర్‌కు కాంట్రాక్ట్ ఇచ్చాడు. సదరు కాంట్రాక్టర్ నెలరోజులుగా ఐదురుగు లేబర్‌లను పెట్టి పనులు చేయిస్తున్నాడు. ఇటీవల ముగ్గురు లేబర్‌లు వెళ్లిపోగా రహీంఖాన్, రోహిత్‌కుమార్‌లు మాత్రమే పని చేస్తున్నారు. బుధవారం ఉదయం విధులకు వెళ్లే వరకు రోహిత్ కుమార్ తలకు బలమైన గాయమై మృతి చెందాడు. వెంటనే వాచ్‌మెన్ ఫంక్షన్ హాల్ ఓనర్‌కు ఫోన్ చేసి చెప్పాడు. రహీంఖాన్ రోహిత్‌కుమార్‌ను దాడి చేసి చంపి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రహీంఖాన్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఘటనా స్థలానికి చేరుకున్న ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్ కేసు దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

అటెండర్ బలవన్మరణం


రాజు (ఫైల్)

శంకర్‌పల్లి: ఫిట్స్ వ్యాధితో ఇబ్బంది పడుతున్న ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన పట్టణ శివారులో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని మహారాజ్‌పేట్ గ్రామానికి చెందిన రాజు(42) మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన కొంతకాలంగా ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో ఆయన మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కాగా పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసు దర్యాప్తు చేయనున్నట్లు వికారాబాద్ రైల్వే పోలీసులు తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన కారు

నందిగామ: ఆటోను కారు ఢీ కొట్టిన ఘటనలో ఆటో పాక్షికంగా ధ్వంసమవగా డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రంలోని నందిగామ శివారులో నూజివీడు సీడ్స్ పరిశ్రమ సమీపంలో పాతజాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. నందిగామకు చెందిన సాలె శ్రీను ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సాయంత్రం నందిగామ నుంచి కొత్తూరు వైపు వెళ్తుండగా.. షాద్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు అద్దాలు పగిలి ధ్వంసమవగా ఆటో డ్రైవర్ శ్రీను తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డబ్బులు ఇస్తేనే ఉత్సవాలు


సమావేశంలో ఉత్సవాల గురించి మాట్లాడుతున్న సర్పంచ్‌లు

- చేసిన పనులకు పైసలు రాలేదు
- వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నాం
- స్పష్టం చేసిన పలువురు సర్పంచులు
- ఫోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

పెద్దేముల్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తేనే నిర్వహిస్తామని, లేదంటే దూరంగా ఉంటామని పలువురు సర్పంచులు తేల్చి చెప్పారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశానికి పూర్తి స్థాయిలో ఫోరం లేక, అధికారులు రాక ఎంపీపీ అనురాధ సమీక్షను వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ లక్ష్మప్ప మాట్లాడుతూ రేపటి నుంచి మూడు వారాల పాటు దశాబ్ది ఉత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పడంతో సర్పంచులు వీరప్ప, రమేష్, హైదర్ తదితరులు లేచి.. వేడుకలకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తేనే నిర్వహిస్తామని, లేదంటే చేయబోమని స్పష్టం చేశారు. గతంలో చేసిన అభివృద్ధి పనులకు నిధులు రాక, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని, మళ్లీ ఉత్సవాలు జరపాలని చెబితే ఎలా అని ప్రశ్నించారు.

అంత చులకనా..

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పంపిణీ చేస్తున్న కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రెవెన్యూ అధికారులు సమాచారం ఇవ్వలేదని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్‌చారీ, గాజీపూర్ సర్పంచ్ వీరప్పలు మండి పడ్డారు. ప్రజాప్రతినిధులు అంటే అంత చులకనా అంటూ వాపోయారు. సమావేశాలకు ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి రాకపోవడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలన్నారు. ఏడాది నుంచి మా సమస్యలు అధికారులకు చెప్పినా.. పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వస్తేనే సమీక్ష నిర్వహించాలన్నారు. ఇదిలా ఉండగా.. పూర్తి స్థాయిలో అధికారులు, పాలక వర్గం లేక సమావేశం వాయిదా వేశామని ఎంపీపీ అనురాధ చెప్పడంతో.. జెడ్పీటీసీ ధారాసింగ్ ఎంపీడీఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇష్టం వచ్చినట్లు సమావేశాలు నిర్వహించడం, వాయిదా వేయడం సరికాదన్నారు.

జీపీలో రూ.750 ఉన్నయ్

- ఉత్సవాలు ఎలా నిర్వహించాలి?
- ప్రభుత్వ ఆదేశాలు పాటించాలి: ఎంపీడీఓ


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్

తాండూరు రూరల్: 'తన గ్రామ పంచాయతీలో కేవలం రూ.750 మాత్రమే ఉన్నాయి. వీటిద్వారా దశాబ్ది ఉత్సవాలు ఎలా నిర్వహించాలి' అని గుంత బాసుపల్లి సర్పంచ్ జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తాండూరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వససభ్య సమావేశంలో సర్పంచులు ఎవరైనా మాట్లాడతారా అని అధికారులు అడగడంతో.. సర్పంచ్ పై విధంగా స్పందించారు. దీంతో అధికారులు అవాక్కయ్యారు. 'దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, ముందుగా డబ్బులు ఖర్చు పెట్టుకోవాలని అధికారులు ఉపన్యాసాలు ఇస్తున్నారు. తాను చిన్న పంచాయతీకి సర్పంచుగా ఉన్నాను. వేడుకలకు వేలాది రూపాయలు ఎక్కడి నుంచి తేవాలి' అని సర్పంచ్ అధికారులను ప్రశ్నించారు. అసలు జీపీలో పైసలు ఉంటేకదా ఖర్చు పెట్టడానికి అని ఆవేదన వ్యక్తంచేశారు. వీరశెట్టిపల్లి సర్పంచ్ నాగప్ప కూడా అదే విధంగా స్పందించారు. దీంతో ఎంపీడీఓ రతన్‌సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలు పాటించి, తప్పనిసరిగా వేడుకలు నిర్వహించాలని సర్పంచులకు చెప్పారు.

యథేచ్ఛగా తరలుతున్న ఇసుక


కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్ వద్ద ఇసుక ట్రాక్టర్లు

మూడు ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

తాండూరు రూరల్: యథేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతోంది. కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించినా అక్రమ దందాకు అడ్డుకట్ట పడడం లేదు. రెవెన్యూ, పోలీసు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారని, రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గోనూర్ గ్రామానికి చెందిన మాచనూర్ అనంతప్ప ట్రాక్టర్(టీఎస్ 34 సీటీ ఆర్ 7757) గోనూర్ వాగు నుంచి బుధవారం తెల్లవారు జామున అక్రమంగా ఇసుక తరలిస్తుండగా.. విషయం తెలుసుకున్న పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. రెండు రోజుల క్రితం వీరశెట్టిపల్లి గ్రామానికి చెందిన గుడిసే నర్సింహులు, యాలాల నరేష్‌లు కూడా ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా.. పోలీసులు పట్టుకున్నారు. మొత్తం మూడు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి, సీజ్ చేసినట్లు ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..

కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు బేఖాతర్ అవుతున్నాయి. అక్రమ రవాణా జరకుండా ట్రాక్టర్ ఇసుక ధర రూ.600లకు ఇస్తామని కలెక్టర్ చెప్పారు. అయినా దందా జోరుగా సాగుతూనే ఉంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలా జరుగుతుందని స్థానికులు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను తొలుత పోలీసులు పట్టుకుంటున్నా.. రెండు రోజుల తర్వాత వ్యాపారుల నుంచి డబ్బులు తీసుకొని వదిలేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

షాబాద్: తెలంగాణలో విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఏబీవీపీ జాతీయ కార్యదర్శి హరికృష్ణ ఆరోపించారు. మండల పరిధిలోని సందార్ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన ఏబీవీపీ కార్యకర్త శ్రీకాంత్ హుమాయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ ముట్టడి లాఠీచార్జిలో గాయపడగా బుధవారం ఆయనను పరామర్శించి మాట్లాడారు. రాష్ట్రంలో గురునానక్, శ్రీనిధి వర్సిటీలు అనుమతులు లేకుండా నడిపించడంతో 4 వేల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారన్నారు. ఉన్నత విద్యామండలి ఎదుట శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టి దాడి చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేని యూనివర్సిటీలకు సెక్యూరిటీ కల్పిస్తూ విద్యార్థి నాయకులపై దాడులు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ ప్రాంత సంఘటన కార్యదర్శి కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి శ్రీకాంత్, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ క్లాం సూర్యప్రకాశ్, జిల్లా కన్వీనర్ మహేశ్, నాయకులు మణికంఠ, ప్రదీప్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సాయం


లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎంతో మంది లబ్ధిపొందుతున్నారని, పార్టీలకు అతీతంగా ఎవరికి ఏసాయం కావాలంటే ఆ సహాయం చేస్తామని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని 90 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, రెండు ఎల్ఓసీ (మొత్తం రూ.59.9లక్షల విలువ చేసే) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. అర్హులైన వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్‌రావు, జెడ్పీటీసీ హరిప్రియ, దోమ జెడ్పీటీసీ నాగిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, రవికుమార్, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

గాలి వీచినా.. చినుకు పడినా చీకటే

విద్యుత్ తీగల చుట్టూ అల్లుకున్న పొదలు

నవాబుపేట: గాలి వీచినా.. చినుకు పడినా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇక రాత్రి వేళలో అయితే అంధకారానిదే రాజ్యం. మళ్లీ ఎప్పుడు సరఫరా అవుతుందో తెలియని పరిస్థితి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణం అని బాధిత గ్రామాల వినియోగదారులు ఆరోపిస్తున్నారు. చాలా గ్రామాల్లో విద్యుత్ తీగల కింద చెట్లు, పొదలు ఉన్నాయి. వాటిని ఎవరూ పట్టించుకోకపోవడంతో అవి పెరిగి పెద్దవై సమస్యను జటిలంగా మారుస్తున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని చించల్‌పేట, అక్నాపూర్, నారెగూడ, గంగ్యాడ, పులుమామిడి, నవాబుపేట, చిట్టిగిద్ద, ఎల్లకొండ, మైతాప్‌ఖాన్ గూడ తదితర గ్రామాలకు సరఫరా అయ్యే విద్యుత్ వైర్లు చెట్ల పొదల్లో చిక్కుకొని ఉన్నాయి. గాలి వీచినప్పుడల్లా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడడంతో పాటు మంటలు చెలరేగుతున్నాయని రైతులు చెబుతున్నారు. కొద్ది రోజులుగా చించల్‌పేట, ఎల్లకొండ ఫీడర్ కింద గ్రామాల్లో కరెంట్ సక్రమంగా ఉండటం లేదు. ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది ఫోన్ చేస్తే ఎత్తడం లేదని ఆరోపిస్తున్నారు. అసలే వేసవి కాలం, కరెంటు లేకపోతే ఉక్కపోతతో పాటు దోమల బెడద ఎక్కువై అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ తీగల వెంబడి ఉన్న చెట్ల పొదలు, కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.


గంగ్యాడ వద్ద చెట్ల పొదల్లో విద్యుత్ స్తంభాలు, వైర్లు

సమస్య లేకుండా చేస్తాం..

చాలా గ్రామాల్లో చెట్ల కొమ్మల నరికివేత సమస్యగా మారింది. అందువల్లే గాలివాన వచ్చినప్పుడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. త్వరలో స్పెషల్‌డ్రైవ్ చేపట్టి, ట్రీకటింగ్ చేసి సమస్య లేకుండా చేస్తాం.

– వేణుగోపాల్‌రెడ్డి, ఏఈ, నవాబుపేట

ఓటమి భయంతోనే నోరు జారుతున్నారు

- అవినీతి, అక్రమాలకు పాల్పడే మంత్రికి బీజేపీని విమర్శించే హక్కులేదు
- పార్టీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

షాద్‌నగర్‌రూరల్: ఓటమి భయంతోనే బీఆర్ఎస్ మంత్రి నోరుజారి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని బీజేపీ నాయకులు విమర్శించారు. మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీజేపీ పై చేసిన విమర్శలకు బుధవారం పార్టీ నేతలు స్పందించారు. పట్టణంలోని దేవి గ్రాండ్ హోటల్‌లో పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్రం ఒక్క పైసా ఇవ్వడం లేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నారని అన్నారు. పల్లె ప్రగతి, డంపింగ్ యార్డు నిర్మాణం, శ్మశాన వాటిక, రైతు వేదికవంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమే నిధులిస్తుందన్నారు. పంచాయతీల్లో సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయక వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బీజేపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదుల, ఉదండాపూర్, కరివెన రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టిన ప్రభుత్వం లక్ష్మీదేవి పల్లిని ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నేతలు శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, విష్ణు వర్ధన్‌రెడ్డి, భూపాలచారి, అశోక్‌గౌడ్, శ్రీనివాస్, మురళి, రుషికేష్, వంశీ, మనోహర్‌రెడ్డి, మోహన్ సింగ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న సర్కార్

పీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంకర్

షాద్‌నగర్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. బుధవారం ఆయన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం దళితులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించి షాద్‌నగర్‌కు సాగునీటిని అందిస్తామని చెప్పిన కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉంటే ప్రస్తుతం సీఎం కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న పునర్‌వైభాన్ని తట్టుకులేకే షాద్‌నగర్ సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇష్టానుసారంగా మాట్లాడారన్నారు. కాంగ్రెస్‌కు 60 చోట్ల అభ్యర్థులే లేరన్న మంత్రికి టికెట్ వస్తుందో లేదో చూసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు బాబర్‌ఖాన్, రఘు, తుపాకుల శేఖర్, వెంకట్‌రెడ్డి, సుదర్శన్, రాజశేఖర్, ముబారక్, రవీందర్‌గౌడ్, సీతారాం, మాణిక్యం, అశోక్, నర్సింహ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకుతో ప్రాణాంతక వ్యాధులు


జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

- దురలవాట్లకు దూరంగా ఉండాలి
- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్: పొగాకు తీసుకోవడంతో ప్రాణాంతక వ్యాధులు సోకుతాయని, పొగాకు నియంత్రణపై మనమందరం చైతన్యం కావాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మానవులు వివిధ రకాల పొగాకు ఉత్పత్తులను తీసుకుంటున్నారని, దీంతో అనేక రకాల జబ్బులు, ప్రాణాంతకమైన వ్యాధులకు గురవుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. సిగరెట్స్, బీడీలు తాగడం, జర్దాలు, పాన్ పరాగ్‌లు తినడం మానుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, ఎంపీపీ ఖాజాఇద్రీస్‌అహ్మద్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, సీఐ నవీన్‌కుమార్, ఎంపీడీఓ వినయ్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుల సంఘం మండల అధ్యక్షుడు రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు నర్సింలు, శేఖర్, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంపీహెచ్ఓలు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి వచ్చి వెళ్తుండగా ..


బోల్తా పడిన ఆటో

- ఆటో బోల్తా
- నలుగురికి గాయాలు
- డ్రైవర్, బాలుడి పరిస్థితి విషమం

కేశంపేట: వివాహానికి వచ్చి బంధువులతో సంతోషంగా గడిపి తిరిగి వెళ్తుండగా అంతలోనే ఆటో ప్రమాదం విషాదాన్ని నింపింది. ఈ ఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పలుగుతండాకు చెందిన వారు కొత్తూరు మండలంలోని వైఎం తండాలో జరుగుతున్న పెళ్లికి వచ్చారు. వారి తిరుగు ప్రయాణంలో ఆటోను డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో అల్వాల శివారులోని కల్వర్టు దిమ్మెలకు ఢీకొట్టాడు. దీంతో డ్రైవర్ రూప్‌సింగ్‌తో పాటు బాలుడు అర్జున్‌కు తీవ్రగాయాలవగా సాలి, బుజ్జి స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. పెట్రోలింగ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ధనుంజయ్ తెలిపారు.

బొడ్రాయి పండుగ రోజునే విషాదం

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

కేశంపేట: గ్రామస్తులంతా బొడ్రాయి ఉత్సవాల్లో ఉండగా.. రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో కాకునూర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన మాదాపురం శ్రీశైలం బైక్‌పై వెళ్తుండగా కేశంపేట శివారులో అదుపుతప్పింది. ఈ ప్రమాదంలో శ్రీశైలం రోడ్డు పక్కన్న ఉన్న చెట్ల పొదల్లో పడి మృతి చెందాడు. బుధవారం మధ్యాహ్నం సంఘటన చోటుచేసుకోగా సాయంత్రం వరకూ గుర్తించలేదు. సాయంత్రం గమనించిన కొందరు వ్యక్తులు గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధనుంజయ్ తెలిపారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

సీడీపీఓ నాగమణి


మేరీ లైఫ్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గర్భిణులు, బాలింతలు

కొత్తూరు: చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఐసీడీఎస్ సీడీపో నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మేరీ లైఫ్ కార్యాలయంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. తాజాగా ఉన్న పోషకాహారాలనే తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శరత్ చంద్రబాబు, తహసీల్దార్ రాములు, ఐసీడీఎస్ కొత్తూరు మండల సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కేశంపేట: ప్రతీ ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వేములనర్వలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బుధవారం ఉత్సవాలకు హాజరైన ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజులయాదవ్, పర్వత్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయికి నేతల పూజలు

కేశంపేట: ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎంపీపీ ఎల్గనమోని రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కాకునూర్, వేములనర్వ గ్రామాల్లో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశుసంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాలరెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మమ్మ, మంజుల, నవీన్‌కుమార్, రాములు నాయక్, జగన్‌నాయక్, శ్రీశైలం గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, జమాల్‌ఖాన్, వేణుగోపాలాచారి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్ మంజుల